# ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

26.01.2021

ద్రావిడ విశ్వవిద్యాలయంలో 72వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.సుశీల వర్శిటీ నూతన అకడమిక్ భవనం వద్దనున్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వర్శిటీ ప్రాంగణంలోని శ్రీకృష్ణదేవరాయులు విగ్రహం, సరస్వతీ దేవి విగ్రహాలకు పూలమాలలు వేశారు.

గణతంత్ర దినోత్సవ సందర్భంగా వర్శిటీ ఎన్‌సీసీ క్యాడెట్లు కవాతు నిర్వహించి వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ... మన భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ విధులను నిర్వర్తించాలన్నారు. భారత స్వాతంత్ర్య సమర యోధులు మనకు స్వాతంత్ర్యాన్ని బహుమతిగా ఇస్తే, రాజ్యాంగ నిర్మాతలు మనకు రాజ్యాంగాన్ని ఒక విధానపరమైన గ్రంథంగా అందించారన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సారథ్యంలో ఏర్పాటైన కమిటీ మన భారతదేశ రాజ్యాంగాన్ని రూపొందించిందన్నారు. మన రాజ్యాంగము అమలులోకి వచ్చిన రోజునే మనకు రిపబ్లిక్ డేగా ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామన్నారు. గాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో దేశభక్తులు తమ వ్యక్తిగత పనులను పక్కనబెట్టి దేశం కోసం అహర్నిశలు పనిచేశారన్నారు. అలాగే తెలుగు సాహిత్యంలో గురజాడ, శ్రీశ్రీ వంటి కవులు, సంఘసంస్కర్తలైన వీరేశలింగం పంతులు మొదలైన వారు సమాజసేవ, పొరుగు వారి కోసం శ్రమించటం వంటి విషయాలను నొక్కి చెప్పారన్నారు. మాకొద్దీ తెల్లదొర తనము.. జానపద పాట ద్వారా శ్రీ గరిమెళ్ళ సత్యనారాయణ గారు తెల్లదొరల ఆకృత్యాలను చాలా చక్కగా వర్ణించారన్నారు. సాహిత్యం మానవాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తెరిగి నిర్వహించినపుడు మనకు నిజమైన గణతంత్రము వచ్చినట్లే అని అభిప్రాయపడ్డారు.

అనంతరం బోధన, బోధనేతర సిబ్బందికి, విద్యార్థినీ విద్యార్థులు వీసీ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ పీఠాధిపతులు, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్‌ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**






ഭവനം பாஷா பவன் ಭಾಷಾ ಭವನ


LOVE - VALUE IT
SMILE - KEEP IT
GOSSIP - IGNORE IT

